మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 9 మార్చి 2024 పేజీలు 8

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

## - పూజల్లో నేతలు ఎంపి, మాజీ ఎంపి, పార్టీ నాయకులు





**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పలు శివాలయాల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పెద్ద శివాలయంలో మహబూబ్‌నగర్ సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, పూజా అర్చన చేసి ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ పాల్గోన్నారు. అదే విధంగా వీరన్నపేట పెద్ద శివాలయంలో పాలమూరు మోడీ బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అప్పన్నపల్లిలోని శ్రీ త్రినేత్ర వీరంజనేయ స్వామి దేవాలయంలో మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కోసం 2 లక్షల రూపాయలు ఎంబెరుమానార్ పీఠం వారికి అందజేశారు. మున్సిపల్ కౌన్సిలర్ అచ్చుగట్ల అంజయ్య, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా మాజీ మంత్రి డా॥ వి. శ్రీనివాస్ గౌడ్ ఏనుగొండలోని శివాలయంలో పూజలు నిర్వహించారు.





# వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని చింతల కుంట గ్రామంలో నూతన శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరైన వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజ నిర్వహించి వాల్మీకి ఆశీస్సులు పొందారు. ఎమ్మెల్యేకు గ్రామ వాల్మీకి నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ రామాయణం రాసిన వాల్మీకి విగ్రహం ప్రతిష్ట మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎంతో పవిత్రమైన ఈ రోజున ఆ పరమేశ్వరి ఆశీస్సులతో గ్రామంలో వాల్మీకి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మిగతా 2లో



# వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం

## - పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు







**లింగాల, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పురస్కరించుకొని శుక్రవారం లింగాల మండలంలోని లోతట్టు అటవీ ప్రాంతంలో గలఅప్పాపూర్ చెంచు పెంట గ్రామపంచాయతీ పరిధిలో గల బౌరాపురం చెంచుపెంటలో పురాతన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాన్ని చెంచు సంస్కృతి సంప్రదాయాల ప్రకారం ఘనంగా నిర్వహించారు. జాతరకు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి వందలాదిమంది చెంచులు భారీగా తరలివచ్చారు. కల్యాణోత్సవంలో భాగంగా చెంచులు ఎదుర్కోల సేవలను నిర్వహించారు. భ్రమరాంబిక తరపున ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ దంపతులు మల్లికార్జునుడు వైపు నుంచి ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి, అశ్లేషా దంపతులు చెంచు పెద్దల సాంప్రదాయ పద్ధతిలో ఎదుర్కోల సేవలో పాల్గొన్నారు. బౌరాపురం చెరువు ఒడ్డున వెలసిన భైరవ స్వామికి, మైసమ్మ అమ్మవారికి పూజలు చేశారు. చెంచు మహిళలు బోనమెత్తి అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. చెంచులు డప్పులతో ఆటలాడుతూ చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. భ్రమరాంబిక ఉత్సవ విగ్రహంను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు మల్లికార్జున ఉత్సవ విగ్రహాన్ని వంశీచందర్ రెడ్డి దంపతులు కళ్యాణమండపం వద్దకి తీసుకొని వచ్చారు. ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయం ఆవరణలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో మిగతా 2లో



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ కేంద్రంలోని పీఆర్‌టీయు తెలంగాణ స్టేట్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం టిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పద్మావతి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చెన్నపద్మ, జమున, రాణిల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం ప్రాముఖ్యత కార్మికత నుండి పుట్టుకొచ్చిన ఉద్యమం మహిళా దినోత్సవం గురించి మాట్లాడుతూ పనికి తగిన సమాన వేతనం, ఓటు హక్కు, మహిళల స్వేచ్ఛ స్వతంత్ర నిర్ణయాలు ఈ ఒక రోజు కాదు అన్ని రోజులు సంతోషంగా ఉండాలి అప్పుడు గురించి చాలా క్లుప్తంగా వివరించడం జరిగింది. మహిళలను చైతన్యవంతం చేసి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను వంట, ఇంటి పని, పిల్లలు కనే యంత్రాలుగానే చూస్తున్నారే తప్ప వారిని ఆత్మగౌరవంతో చూడడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు వెంకటేశ్వరి, ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు హసీనా, అమ్మాయిలను అధికశ్రమ కోర్చి ఉన్నత చదువులు చదివించిన తల్లి అలివేలను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు వరప్రసాద రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బౌద్ధారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు శేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

ఆ పరమశివుని, వాల్మీకి ఆశీస్సులతో గ్రామంలో ప్రతి ఒక్కరు ఇదేవిధంగా ఐక్యతతో కలిసి మెలిసి గ్రామంలో అన్ని కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వామిని గ్రామ అభివృద్ధిని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాయప్ప, హరి ప్రసాద్ గౌడ్, విశ్వనాథ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామకొండ క్షేత్రం పైన ఏర్పాట్లు పరిశీలించిన సీఐ



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆదివారం ప్రత్యేక అమావాస్య రోజు క్షేత్రం పైనా స్వయంభూ శ్రీ రామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శుక్రవారం రూలర్ సీఐ గాంధీ నాయక్, ఎస్సై రాఘవేందర్ పరిశీలించారు. అదేవిధంగా శ్రీరామకొండ క్షేత్రం పైన ఉన్న శ్రీరాముని దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి .రవి, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్ నారాయణ, పార్టీ నాయకులు శ్రీనివాసులు ,కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## చొక్కంపేట శివాలయంలో పరమ శివుడికి ప్రత్యేక పూజలు



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాజాపూర్ మండలంలోని చొక్కంపేట గ్రామంలోని శివాలయంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో శివలింగాన్ని దర్శించుకున్నారు. చొక్కంపేట గ్రామస్తులను, రాజాపూర్ మండల ప్రజలను ఆ మహా శివుడు చల్లగా చూడాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు వారు తెలిపారు. మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో చొక్కంపేట గ్రామానికి చెందిన పలువురు యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## మోటార్ సైకిల్ పైనుంచి మహిళా గొంతులో గొలుసు చోరీ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండల పరిధిలోని చాకలి పల్లి గ్రామానికి చెందిన మామిళ్ళ యశోదమ్మ శివాలయం దగ్గరకు బీటు రోడ్డుపై వెళ్తుండగాగొంతులో ఉన్న బంగారు గొలుసు మోటార్ సైకిల్ పై వెళ్తూ లాక్కొని వెళ్లిన సంఘటన చోటు చేసుకున్నది వనపర్తి సీఐ నాగభూషణరావు వివరాల మేరకు శుక్రవారం ఉదయంగ్రామానికి చెందిన మామిళ్ళ యశోదమ్మ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వ్యవసాయ పొలం దగ్గర ఉన్న శివాలయం దగ్గరకు పూజాల నిమిత్తం బిటి రోడ్డుపైన నడుచుకుంటూ వెళు చుండగా గోపాల్పేట వైపు నుంచి మోటార్ సైకిల్ పైన ఇద్దరు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి మోటార్ సైకిల్ దిగి కేశంపేటకు దారి ఎటు అని అడగగా ఆమె ఊర్లోకి వెళ్లి రచ్చకట్ట నుండి వెళ్లాలని చెప్పుచుండగానే అవకాశం చూసుకొనిఆమె గొంతులో ఉన్న బంగారు గొలుసు లాక్కుని మోటార్ సైకిల్ పై వెళ్ళారని గొలుసు లాగిన వ్యక్తి ఎరుపు రంగు షర్ట్ వేసుకున్నాడని బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు సంఘటన స్థలాన్ని సిఐ నాగభూషణం రావు పరిశీలించారు.

## వైభవంగా భ్రమరాంభ మల్లికార్జున స్వామి కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)





చెంచు పూజారులు సాంప్రదాయతిలో శివపార్వతుల కళ్యాణం ను వైభవంగా నిర్వహించారు. చెంచులతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి దంపతులు భక్తులు, భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెంచులకు ఉచితంగా బస్సులో ప్రయాణ సౌకర్యాలు కల్పించారు. ఆలయం వద్ద భోజనం, నీడ, నీరు సౌకర్యాలను ప్రభుత్వమే కల్పించింది. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇరుకైన అడవి మార్గం గుండా వాహనాలు బౌరావపురానికి రావడంతో అడవి మార్గం శివనామస్మరణకు మారు మ్రోగింది డి.ఎస్.పి, సిఐ పర్యవేక్షణలో లింగాల ఎస్సై జగన్మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు ఎటువంటి ఆవంచనీయ సంఘటన జరగకుండా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు రీతిలో భద్రత చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నలుమూలల నుండి వచ్చిన చెంచు ఆదివాసీ భక్తులు పాల్గొన్నారు.

# పరమశివుని దర్శించుకున్న ఎమ్మెల్యే





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల కేంద్రములో మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ పరమశివుని ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గం ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన మాఘమాసంలో శివ స్వాములు దీక్షలు పొంది 41 రోజులపాటు కఠినమైన దీక్షను నిర్వహించి మహాశివరాత్రి రోజు శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుంటారని, పవిత్రమైన శివరాత్రి రోజు ప్రతి ఒక్కరూ ఇంటిలో శివనామస్మరణ చేస్తూ ఉపవాసము నిర్వహించి రాత్రి జాగారం చేస్తారని, ఇలా చేయడం వల్ల ప్రతి ఒక్కరి ఇంటిలో ఆ శివుని ఆశీస్సులతో అన్ని విధాలుగా శుభాలు జరుగుతాయని భావిస్తున్నామని తెలిపారు. ఆ శివుని ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం లోని ప్రజలకు రైతులకు అన్ని విధాలుగా దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు, యుగంధర్ గౌడ్, టీచర్ గోవిందు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి పండుగ





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో మహా శివరాత్రి పండుగను శుక్రవారం నాడు ఎ.ుంనంగా సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం సాయంత్రం వరకుభక్తులు పెద్ద మొత్తంలో పాల్గొని అభిషేకాలు చేశారు సాయంత్రం ఊరేగింపు రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు మండల పరిధిలోని బుద్ధారం శ్రీ శ్రీ గండి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుంచి అభిషేకాలు గణపతి హోమము మధ్యాహ్నం రెండు గంటలకు గిరిజా కళ్యాణం అన్నదాన కార్యక్రమం రాత్రి 12 గంటలకు అభిషేకము అభిషేకం కార్యక్రమంలో దేవస్థాన ట్రస్ట్ చైర్మన్ బిజినాపల్లి జెడ్పిటిసి తుము హరిచరణ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## శివాలయాలలో భక్తుల సందడి





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని మండలంలోని స్థానిక శివాలయాల్లో భక్తుల సందడి నెలకొంది.శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా శివలింగానికి అభిషేకాలు నిర్వహిస్తే సకల పాపాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. చిన్న వడ్డేమాన్ సమీపంలో స్వయంభు వెలసిన శ్రీ రామలింగేశ్వర ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు.శ్రీ రామలింగేశ్వరుని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు.మహాశివరాత్రి పర్వదినంలో ప్రధాన ఘట్టమైన లింగోద్భవ కాలంలో లఘు అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ పూజారి వీరేశం తెలిపారు.మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలను చేపట్టి భక్తి భావంతో ఉంటారు.మనసటి రోజు ఇష్టదైవాలకు నైవేద్యం సమర్పించి ఉపవాస దీక్షలను విరమిస్తారు.ఆయా గ్రామాల్లోని స్థానిక శివాలయాల్లో భక్తులు శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు.ఆయా గ్రామాలు శివనామస్మరణతో భక్తి భావంతో మునిగాయి.

## శివరాత్రి పర్వదినాన శక్తి పీఠం చలివేంద్రం ప్రారంభం




**నారాయణపేట్‌టౌన్, మేజర్‌న్యూస్:** వేసవికాలం ఎండ తీవ్రత నానాటికీ పెరుగుతుండటం చేత బాటసారుల దాహార్తి తీర్చడానికి, సామాజిక బాధ్యతను వహిస్తూ, శ్రీ సంత్ మఠ మూల సంస్థానం- శక్తి పీఠం ఆధ్వర్యం లో మహా శుక్రవారము రోజు మహా శివరాత్రి పర్వదిన శుభ సందర్భంగా శక్తి పీఠం మాఢవీధిలో ఉదయం శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ శాంతానంద పురోహిత్ గారు మరియు శక్తి పీఠం బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చేతుల మీదుగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ప్రారంభించడం జరుగింది. ఇట్టి శక్తి పీఠం చలివేంద్రం సేవలను బాటసారులందరూ సద్వినియోగం చేసుకోగలరని వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ %డ% మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, శ్రీ రుద్రసముద్రం రాములు, శ్రీ నడిమింటి మురళీధర్, శ్రీ యాదగిరి నారాయణరెడ్డి, డాక్టర్ దేశాయ్ మధన్ మోహన్ రెడ్డి, ఉట్కూర్ విశ్వావసు పురోహిత్ అగ్నిహెూత్రి పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : టిఎంయూ నేత అశ్వద్ధామరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** గత 7 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్క రించి ఆదుకో వాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఆర్టీసీ ఎండి సజ్జనార్ కలసి విన్నతీ పత్రాన్ని సమర్పించారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని,కార్మికులకు రావలసిన రెండు పీఆర్సీలు,ఉద్యోగ భద్రత,డిఎ అరియర్స్ చెల్లించాలని, గత పిఆర్సీకి సంబంధించిన 50 శాతం బాండ్స్ బకాయలు, సీసీఎస్, పిఎఫ్‌కు చెల్లించాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శంకర్, రాజలింగం, మోహన్ లాల్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వీసిఎస్ రెడ్డి,మహబూబ్ నగర్ రీజనల్ కార్యదర్శి డిఎస్.చారి తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం



**అలంపూర్ మేజర్‌న్యూస్:** దోపిడి పీడనలకు స్త్రీ పురుష అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సమ సమాజ సేవా ట్రస్ట్ సభ్యులు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సమ సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుదేవ్‌స్కూల్‌లో ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాలేజీ హాస్టల్ వార్డెన్ షరీఫ కు శాలువా పూలమాలతో సన్మానం చేశారు. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ పని ప్రదేశంలో మెరుగైన సౌకర్యాల కోసం వేతనాల పెంపు కోసం దీర్ఘకాలిక పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ 1857మార్చి 8న న్యూయార్క్ నగరంలోజరిగిన పోరాటం అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. 1910 నుండీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుందని నేటికీ మహిళల పట్ల లైంగిక వేదింపులు అవమానాలు జరుగుతున్నాయని పురుషులతో పాటు సమానంగా వేతనాలు మహిళకు ఇవ్వడం లేదని మహిళలకు అమలు చేస్తామన్న 33 శాతం రిజర్వేష్లను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ సమాజ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి నాగరాజు కోశాధికారి ఏమెలమ్మ డైరెక్టర్లు రమేష్ జాన్సన్ రాజు అశన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ పార్లమెంట్ ఫెస్టివల్‌లో భవాని శెట్టి





**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2024లో మహబూబ్ నగర్ ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని పాల్గొంది .దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి 87 మంది విద్యార్థులు యూత్ పార్లమెంట్లో పాల్గొనగా తెలంగాణ నుంచి పాల్గొన్న ముగ్గురిలో మహబూబ్నగర్ విద్యార్థిని భవాని శెట్టి పాల్గొందని కళాశాల ప్రిన్సిపాల్ డా:విజయ్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం జనుంపల్లి గ్రామానికి చెందిన శివశంకర్, ఉమామహేశ్వరి దంపతుల కుమార్తె భవాని శెట్టి బీఎస్సీ కంప్యూటర్స్ మూడవ సంవత్సరం చదువుతుంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన యూత్ పార్లమెంటు ఫెస్టివల్ లో పాల్గొనేందుకు తొలుత జిల్లాస్థాయిలో నిర్వహించిన సెమినార్లో పాల్గొన్న భవాని శెట్టి రాష్ట్రస్థాయికి ఎంపికై, రాష్ట్రం నుంచి, జాతీయస్థాయిలో నిర్వహించిన సెమినార్ లో పాల్గొంది. “ఇండియా విశ్వ గురు ఎలా చెందాలి” అనే అంశంపై అనర్గళంగా మాట్లాడిన భవాని శెట్టి యూత్ పార్లమెంటు ఫెస్టివల్ 2024 కి ఎంపికైంది. క్రమంలో ఈనెల 5, 6 తేదీల్లో న్యూఢిల్లీలోని పార్లమెంటు సెంట్రల్ హాల్లో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా అధ్యక్షతన నిర్వహించిన యూత్ పార్లమెంటు సమావేశంలో భవాని శెట్టి పాల్గొంది. పార్లమెంటు సమావేశంలో ఎంపీలు కూర్చునే చోటనే 87 మంది విద్యార్థుల నడుమ కూర్చున్న భవాని శెట్టి అక్కడ పలు అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొంది ఈ సందర్భంగా గురువారం మహబూబ్నగర్ చేరుకున్న భవాని శెట్టి మాట్లాడుతూ, పార్లమెంటులో “మార్పును కోరే నిర్మాతలుగా యువత” అనే అంశంపై యువత బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సును ఉపయోగించడం భవిష్యత్తుకు ఎందుకు కీలకం వంటి అంశాలపై ఇప్పుడు టెక్నాలజీ పెరుగుతున్న కూడా మన గూగుల్ ఫౌండర్స్ గాని మైక్రోసాఫ్ట్ ఫౌండర్స్ గాని సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వారు ఇక్కడ ఉండకుండా బయటి దేశాలకు ఎందుకు వెళ్తున్నారు ,అనే అంశాలపై మాట్లాడి ప్రశ్నలు, సూచనలు ఇవ్వడం జరిగింది. నాకున్న ప్రతిభను గుర్తించి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాల, కళాశాల స్థాయిలోని గురువుల, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ సహకారంతో ఢిల్లీలోని సెంట్రల్ హాల్లో ప్రసంగించడం లోక్సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, సెంట్రల్ యూనియన్ మినిస్టర్ అనురాగ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేసింది. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ భవాని శెట్టిని అభినందిస్తూ అటు గ్రామానికి ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిందని కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ అభినందించడం జరిగింది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**గద్వాల టౌన్ :** గ్యాస్ సిలిండర్ పై 100 రూపాయలు తగ్గించినందుకు ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోకి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వంట గ్యాస్ సిలిండర్ పై రూ.100 తగ్గిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడి శుక్రవారం ప్రకటించారని దీని వల్ల లక్షలాది కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ముఖ్యంగా 'నారీశక్తి' కి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు, వంటగ్యాస్‌ను అందుబాటు ధరలో అందించటం వల్ల కుటుంబాల అభివృద్ధికి మద్దతునిస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారత, సులభతర జీవన విధానాన్ని అందించడంలో భాగంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, అసెంబ్లీకి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి శివారెడ్డి, కౌన్సిలర్ రజక జయశ్రీ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాసు, అసెంబ్లీ కో కన్వీనర్ శ్యాం, బిజెపి సీనియర్ నాయకులు డబ్బిలేటి నరసింహ, రఘుగౌడ్, ఢిల్లీ వాలాక్రిష్ణ, గాంజా సాయి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలపై దాడులు అమానుషం - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్




**పానగల్ (మేజర్ న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశవ్యాప్తంగా అనగారిన వర్గాల తోపాటు దళితులు ముస్లింలు, క్రిస్టియన్లు, అంబేద్కరిస్ట్ లు, కమ్యూనిస్టులు, మహిళల పైన దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు ఎక్కువయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి జబ్బర్ ఆరోపించారు. మండల పరిధిలోని రెమోద్దుల గ్రామంలో సిపిఎం నాయకులు భగత్ అధ్యక్షతన జరిగిన గ్రామ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి ప్రభుత్వ పెద్దలు కులం మతం ప్రాంతం ఆధారంగా ప్రజల మధ్య చీలికలు చేస్తూ పరిపాల కొనసాగిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై ఉప చట్టాల కింద కేసు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న పాలకులు ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగులను కూడా మోసం చేశారన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పజెప్పి ప్రైవేట్ రంగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు, చివరికి రాజ్యాంగానికి ప్రమాదం ఉంచి ఉందని ప్రాచీన భారత మను ధర్మ శాస్త్రాన్ని తిరిగి అమలు పరిచేందుకు బిజెపి సంగు పరివార శక్తులు ప్రయత్నిస్తున్నారని అయన ఆరోపించారు, 400 సీట్లతో మేమే అధికారంలోకి వస్తున్నామని బీజేపీ నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు లౌకిక శక్తులు బలపడుతున్నాయని బిజెపి ప్రజా వ్యతిరేక మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు విసుగు చెందారని కాబట్టి లౌకిక విలువలతో కూడిన ఇండియా కూటమిని దాన్ని భాగస్వామ్య పక్షాలను గెలిపించి భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడుకునేందుకు రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వెంకటయ్య, జి వెంకటయ్య, ఆంజనేయులు, ఎండి కాజా, వి భాస్కర్, ఎం బాలకృష్ణయ్య, బాలకిషన్, కిష్టయ్య, చిట్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణభారతంలో బీజేపీకి ఒక్క ఎంపీ సీటురాదు - టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** దక్షిణభారత దేశంలో బీజేపీకి ఒక్క పార్లమెంట్ సీటు రాదని టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ నాయకులు డీకే అరుణ విమర్శించడం సరికాదన్నారు. 60 ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అభివృద్ధికి ఏమిచేయలేదని డీకే అరుణ చెబుతున్నారని, నేనా అభివృద్ధి చేశానని అంటున్నారని ఈ రెండు మాటలకు పొంతన లేదన్నారు. మీరు అప్పుడు ఏ రాజకీయ పార్టీలో ఉండి జిల్లాను అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. నల్లమల్ల, జిల్లా బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని, కాని జిల్లా బీజేపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ప్రపంచంలోనే 28శాతం పేదలు భారతదేశంలోనే ఉన్నారని నేషనల్ హ్యూమన్ ఇండెక్స్ ప్రకారం నివేదికలు చెబుతున్నాయన్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల 42 వేల పోస్టులను బ్యాక్ లాగ్ లో పెట్టారని ఆరోపించారు. దేశంలో బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదో ఇక్కడి బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై అవినీతి అక్రమాలు చేస్తున్నారని పదే పదే చెప్పే బీజేపీ నాయకులు సీబీఐతో ఎందుకు విచారణ జరపలేదని ప్రశ్నించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధిచెబుతారని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ , జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షులు లింగం నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు బెక్కరి అనిత పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి
## - శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**పానగల్ (మేజర్‌న్యూస్):** మండలకేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పురస్కరించుని శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలోని శివాలయాలలో భక్తులు శివుడికి అభిషేకాలు నిర్వహించారు, పాలు గ్రామాలలో ఆలయాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, మండల పరిధిలోని కేతేపల్లి కన్యకపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శివుడికి అభిషేకం చేపట్టారు, పానగల్‌లో అర్ధరాత్రి శివపార్వతులకు కల్యాణం కన్నులపండుగల నిర్వహించారు, మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం



**గండీడ్ మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం పగిడ్యాల్ గ్రామంలో 5 లక్షల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్యపు రెడ్డి, అంజిలయ్య,మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి, మహేందర్,నారాయణ,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివాలయాల్లో పూజలు



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా మండలంలో ఉన్న శివాలయాలలో వైభవంగా పూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాసంతో శివలింగాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు దేవాలయానిర్వాహకులు వివిధరకాల పూలతో శివలింగాలను ప్రత్యేక అలంకరణ చేశారు. అదేవిధంగా శివనామస్కరణంతో శివాలయాల్లో భక్త జనసాంద్రతతో మారుమోగాయి. మాజీ సర్పంచ్ కృష్ణయ్య కుటుంబ సభ్యులతో కలిసి శివాలయంలో ఉన్న శివలింగానిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆపదలో ఉన్న స్నేహితునికి ఆర్థిక సహాయం



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్త రాంనగర్ గ్రామానికి చెందిన చెందిన జానయ్య 33 సంవత్సరాలు రెండు రోజుల క్రితం బల్మూరు మండలం మహాదేవపూర్ గ్రామ స్టేజి దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో దూరంగా గాయపడ్డారు ప్రస్తుతం వెల్దండ మండలం ఎనమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న %గ్రా,న,నా% హై స్కూల్ ఉప్పునుంతల 2004-2005 టెన్త్ బ్యాచ్ కి సంబంధించిన స్నేహితులు అక్కడికి చేరుకొని కుటుంబానికి భరోసా కల్పిస్తూ22000 ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న స్నేహితుని ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆ కుటుంబానికి ఎప్పుడు ధైర్యంగా ఉంటామని వారన్నారు స్నేహితులు %గ్రా%. మహేష్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, బర్ల బాలస్వామి, చిన్న జంగయ్య, బాలయ్య, సైదులు, నరేంద్ర చారి, లింగస్వామి, నాగరాజు, ఖాసీం, మణిందర్, శ్రీశైలం, సైదులు, రాజేందర్, కుర్మయ్య, చేంద్రమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ లో శుక్రవారం నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, క్లబ్ అధ్యక్షులు సత్య శీలారెడ్డి, క్లబ్ సెక్రటరీ కృష్ణారెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా నారమ్మగారి నర్సిరెడ్డి శంకరమ్మల జ్ఞాపకార్ధంగా ఈ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సిల్వర్ జూబ్లీ క్లబ్ అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టిందని క్రీడలకు పెద్ద పీట వేసిందని అన్నారు. పోటీలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. క్రీడా పోటీల నిర్వహణను సుబ్బిరెడ్డి మోహన్ రెడ్డి నిర్వహిస్తున్నారని క్రీడాకారులకు ఎలాంటి అవసరం ఉన్న సంప్రదించగలరని సూచించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు నారమ్మ గారి కృష్ణారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, కాంత రెడ్డి అందించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఆవుల రమేష్ , కోశాధికారి బాదం పాండు, ఎంసీ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీకాంత రెడ్డి, తిమ్మారెడ్డి, గుట్ట రవి, వరప్రసాద్, మన్మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## ముంపు బాధితుడు దీక్ష , స్పందించని అధికార యంత్రాంగం



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఇరవై రెండు రోజుల నుంచి బండరాయిపాకుల గ్రామానికి చెందిన సుకుమార్ రెడ్డి తనకు రావాల్సిన ముంపు నివాసిత పరిహారం గురించి ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే, కానీ నేటి (శుక్రవారము)వరకూ కూడా సంబంధిత శాఖ అధికారుల నుంచి ఏలాంటి సమాచారం లేదు. అధికారుల తీరుకు నిరసనగా కొన్ని రోజులు అర్ధ నగ్నంగా దీక్ష కూడా చేశాడు .అయిన ఎవరు పట్టించుకోవడం లేదు అధికారుల తీరు ఇలాగే ఉంటే తన దీక్ష కార్యక్రమం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపడతానని చెప్పారు.గత ప్రభుత్వం చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో రెండవ ప్యాకేజ్ ఏదుల ( వీరాంజనేయ)రిజర్వాయర్ లో బండరాయిపాకుల ముంపు గ్రామం, కానీ సంబంధిత గ్రామ పౌరులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు ఎవరూ సరిగా స్పందించకపోవడం లేదు ఎందుకు? అని అడుగుతున్న .ఆర్ టి ఎ సమాచారం ఉన్నాకూడా అధికారులు స్పందిస్థలేరని,బండరాయి పాకుల గ్రామానికి చెందిన వారికి పనికవలంటే ఎప్పుడు సర్వర్ సమస్య వల్ల టోకెన్ లు కావు కానీ గ్రామానికి చెందని వారికి లోలోపల సర్వర్ తెరుచుకుని టోకెన్‌లు అవుతున్నవి . కలెక్టర్ కార్యాలయం లో ఒక విశ్రాంత ఉద్యోగి తప్పుడు సంచారం వల్ల తమను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని సుకుమార్ రెడ్డి అన్నారు. పాత బండరాయపాకుల గ్రామంలో ఉన్న ప్రజలు రోజు రోజుకు ఖాళీ అవుతున్నదున,ఇప్పటికే దాదాపు చాలా భాగం ఖాళీ అయిపోయారు, బాధితుడు సుకుమార్ మాట్లాడుతూ గత 36 నెలలు నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్న పునరావాసము అమౌంట్ ఇవ్వడం లేదు, కొత్త గ్రామంలో లో నివాస స్థలం ఇవ్వలేదు, ఖాళీ అవుతున్నందున పాత గ్రామంలో దొంగల బెడద ఎక్కువ అయింది, మాకు భద్రత కల్పించాలి అని. రాత్రి పూట గ్రామంలోని విధి దీపాలు (లైట్)కూడా వెలగడం లేదు ,రాత్రులు బయటికి వెళ్ళాలంటే చాలా ఇబ్బంది మరియు భయంగా ఉంది అన్నాడు.అధికారుల తీరును నిరసనగా మేము ఇరవై రెండు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నాం అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు అని పత్రిక ముఖంగా తన బాధను వ్యక్తం చేశారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**పాలమూరు మేజర్‌న్యూస్:** టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహిళా సబ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి మాట్లాడారు. సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని,లింగ వివక్షలేని, అసమానతలు లేని సమాజ స్థాపనకు ప్రభుత్వం నిరంతర చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి. జయంతి,ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్, కిష్టయ,మహిళా సభ్యులు సునిత, రాధమ్మ, రుకియా సుల్తానా, ప్రశాంతి, హేమంత్ కుమార్, అజయ్ పాల్గొన్నారు. టి పి ఎస్ కే, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలోని రెడ్ క్రాస్ భవన్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజ్యాంగ హక్కులు- చట్టాలు అమలు అంశాలపై జిల్లా సదస్సు నిర్వహించారు. టి.పి.ఎస్.కె జిల్లా కార్యదర్శి వి.కురుమూర్తి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వి.పద్మ మాట్లాడుతూ రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులు, సౌకర్యాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహిళా బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన బి.జె.పి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ప్రముఖ కవి పరిమల్ మాట్లాడుతూ శ్రామిక మహిళలు వంటింటి పనులు తోపాటు బయటి కులీ పనులు చేసి కుటుంబ భారాన్ని మోస్తున్నారన్నారు. మహిళలు చైతన్యం కావాలని అన్నారు.ఐద్వా జిల్లా నాయకులు శ్యామల, గౌసియా,జ్యోతి, అంజమ్మ,సుమిత్ర,కృష్ణవేణి పాల్గొన్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ విభాగాల మహిళా కార్మికులతో శ్రామిక మహిళ ఏఐటీయూసీ పతాకం ఆవిష్కరించి,ర్యాలీ నిర్వహించి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ మహిళా కార్మికులకు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి,కార్యదర్శి సురేష్,మహిళా కార్మికులు వసంత, దేవి, రేణుక, వెంకటమ్మ ,ఎల్లమ్మ, నాగలక్ష్మి, అలివేల,వరలక్ష్మి,మంగమ్మ,సత్యమ్మ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినా న్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రత్యేకించి శివాలయాలలో భక్తిశ్రద్ధలతో ఉపవాసాలను పాటిస్తూ శివపార్వతుల కళ్యాణం తో పాటు భజన కార్యక్రమాలను నిర్వహించారు.

## విరబూసిన మోదుగ



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** రోడ్డు మార్గాన వెళ్తుంటే అరుణవర్ణంలో ఉండే మోదుగ పూలు ఆకర్షిస్తున్నాయి. పెద్దమందడి మండల కేంద్రంతో పాటు తదితర గ్రామాల రోడ్ల మార్గాన విరబూసిన మోదుగ పూల దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. ఈ మోదుగ పూలు ఫిబ్రవరి, మార్చి నెలల్లో విరగబూస్తాయి. మోదుగ పూలంటే పరమశివుడికి అత్యంత ఇష్టం. అందుకే మహా శివరాత్రి రోజు శివుడికి ఈ పుష్పాలతో అలంకరించి పూజిస్తారు. హెూలీ పండుగ పూట మోదుగ పూలను రంగుల తయారీలో వినియోగిస్తారు. ఈ మోదుగ పూలతో ఎన్నో రకాల ఆయుర్వేదిక మందులను తయారు చేస్తారు.

## హాజిలాపూర్ తాండా భాస్కర్ నాయక్ పుట్టిన రోజు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మాజీ సర్పంచ్ హాజిలాపూర్ తాండా భాస్కర్ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ ను సన్మానించి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో వర్ధిల్లాలి అని దీవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్రయ్య హాజహార్ అలీ నీల్య నాయక్ కోట్ల రాజేష్ మల్లేష్ యాదవ్ గోపాల్ నాయక్ శివరాములు శ్రీహరి బంక ఆంజనేయులు శివ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ స్వామి రథోత్సవం





**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా వల్లభాపురం దత్తాత్రేయ స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి వివిధ గ్రామాల ప్రజలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం రథోత్సవము కు వివిధ చుట్టుపక్కల కర్ణాటక గ్రామాల ప్రజలు స్వామివారి రథోత్సవాని కన్నుల పండువగా నిర్వహించారు. రథోత్సవం ముందు కోలాటం ఉత్సవాలు ఆకట్టుకున్నాయి ఈ రథోత్సవ కార్యక్రమంలో నిత్యానంద స్వామి, మాతాజి, దత్తాత్రేయ స్వామి టెంపుల్ చైర్మన్ దత్తు, ఆలయ సెక్రెటరీ రామలింగారెడ్డి, కర్ని జగదీష్, ఎంపీపీ వనజమ్మ దత్తు, పంచదేవ్ పహాడ్ జగదీష్, ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల ఆత్మగౌరానికి ప్రతీక బౌరాపురం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** చెంచుల ఆత్మ గౌరవానికి ప్రతీక గా నిలిచిన భౌరాపురంను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి తెలంగాణ ఆదివాస జాతరైన మేడారం లాగా బౌరాపురం భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరను నిర్వహించుటకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం బౌరాపురం ఆలయ వద్ద జరిగిన చెంచుల సభలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం కంటే ఎన్నో ఏళ్ల పురాతనమైన బౌరాపురం ఆలయమన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. నల్లమల ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల ప్రాంతం గూర్చి అన్ని తెలుసని అన్నారు. బౌరాపురం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో రికార్డ్ స్థాయి మెజార్టీతో కానీ ఎమ్మెల్యేగా గెలిచానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో ఈ ప్రాంత అభివృద్ధికి నోచుకునే ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి కృషి చెస్తున్నారని అన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారికంగా ఈ కళ్యాణోత్సవాన్ని అనాదిగా వస్తున్న చెంచుల సాంప్రదాయం ప్రకారం చెంచు పూజారులతోనే జరిపిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో చెంచుల మహాసభ నిర్వహించుకున్న మాదిరిగానే వచ్చే ఏడాది బౌరాపురం వేదికగా చెంచుల మహాసభ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. బౌరాపురంలో బ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ ఏర్పాటు చేస్తామన్నారు. చెంచుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటు, పెంటలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు తెలిపారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సీఎం సహాయ సహకారాలతో అభివృద్ధిపరిచి భౌరాపురంను మరో తెలంగాణ శ్రీశైలం గా తీర్చిదిద్దుతామని అన్నారు. చెంచు పెద్దలు మాట్లాడుతూ చెంచులకు ఆదివాసీల భవన్ మంజూరు చేయాలని,కృష్ణా నదిలో చేపలు పట్టుకునేందుకు అవకాశం కల్పించాలని, ఎస్.టి. రిజర్వేషన్లలో ఇతరులు చేర్చవద్దని కోరారు. గతంలో చెంచుల జనాభా తక్కువగా ఉన్నట్టు రికార్డుల్లో చూపెట్టగా ప్రస్తుతం లక్షల్లో చెంచుల జనాభా ఉన్నట్లు లెక్కల్లో చూపెట్టడం పలు అనుమానాలకు తావిస్తున్నదని ప్రభుత్వం విచారణ జరిపి చెంచుల హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు జిల్లాలకు చెందిన చెంచులు, చెంచు నాయకులు, వివిధ చెంచు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన గుండాల - బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వెల్దండ :** మండలపరిధిలోనే గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో శివన్నమస్మరణం మారుమో గింది. శివరాత్రి పర్వదిన పురస్కరించుకొని మండ లంతో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాల ప్రజలు, చుట్టుపక్కల మండలాలైన కల్వకుర్తి, వంగూరు, తలకొండపల్లి. కడ్తల్, ఆమనగల్, మాడుగుల తదితర మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గుండంలో పుణ్యస్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజి సర్పంచ్ భూపతి రెడ్డి, మాజి సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, జియగుడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ తదితరులు ఈ కాలం నిర్వహించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతిలాల్ నాయక్, మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణ, రమేష్, పూజారులు బాలస్వామి, కృష్ణయ్య, నరహరి, సంతోష్, సురేష్, ఇన్స్పెక్టర్ వీణా, ఈ ఓ ప్రసాద్, సిబ్బంది కిషన్ తదతరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్



**మక్తల్, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పురస్కరించుకొని గురువారం నాడు మక్తల్ పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున ఆలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ వారి సతీమణి పి.ధనలక్ష్మి దంపతులు కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తిప్పాయ స్వామి వారిని ఆశీర్వదించి శాలువా తో ప్రత్యేకంగా సన్మానించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ మాట్లాడుతూ శ్రీశైలం మల్లన్న అసలు స్వరూపం ఇక్కడే అని అందుకే ఈ ఆలయానికి ఎంతో ప్రసిద్ధి ఉంది అన్నారు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకునేవారు అంత దూరం వెళ్ళని పేద ప్రజలు ఈ స్వామివారిని దర్శించుకోవడం వలన శ్రీశైలం మల్లన్న ను దర్శించుకున్నట్లేనని ఈ ప్రాంత ప్రజల నమ్మకం విశ్వాసం అన్నారు అందుకే ఈ ఆలయానికి ఎంతో దూరం కెళ్ళి వేలాది మంది వచ్చి స్వామివారి దర్శించడం ప్రత్యేకత అన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణోత్సవం







**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శుక్రవారం నాడు శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగ వైభవంగా కొనసాగింది. ప్రతి ఒక్కరూ ఇంట్లో శివరాత్రి పురస్కరించుకొని ఒక్కపొదుతో భక్తులు స్వామివారికి ప్రత్యేకంగా ఉంటూ తమ కోరిన కోరికలు తీర్చుకుంటున్నారు. నైట్ మొత్తం జాగారం చేస్తూ మేలుకొని ఉంటూ అనంతరం.మరుసటి రోజు ఫలహారాలతో ఒక పోదును విడుస్తూ స్వామివారి నీ దర్శించుకుని పలహారాలు సమర్పించి నైవేద్యంగా సేవిస్తున్నారు. మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల శివాలయాలలో మహిళలు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాల వద్ద కిక్కిరిస్తూ కనబడ్డారు శివ పర్వతల కళ్యాణోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని వారి యొక్క కళ్యాణ వైభోగాన్ని వేక్షిస్తూ చూశారు అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు అందించిన బిఆర్ఎస్ నాయకురాలు ఎన్ ఐ మేరమ్మ



**అయిజ మేజర్‌న్యూస్ :** అయిజ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ నాయకురాలు ఎన్ ఐ మేరమ్మ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గుర్రం తోట నివాసులైన  కొందరు వితంతు మహిళలను కలుసుకొని పరమార్శించిన మేరమ్మ కొందరు మహిళల భర్తలు అనారోగ్యంతో   మరణించినారు.అలాంటి ఒంటరి మహిళలను ఈ రోజు వారిని కలుసుకొని వారితో మాట్లాడి దైర్యముతో ,జాగ్రత్తగా సమాజంలోజీవించాలి, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ..తమ పిల్లల చదువును నిర్లక్ష్యం చేయవద్దంటూ కోరారు. ఈ సందర్భంగా వారిలో అనిత భర్త కీ.యు.రమేష్ , సరోజామ్మ భర్త కీ. గడ్డం మల్దకల్ , కిష్టమ్మ భర్త కి.చిన్నోనిపల్లి కీ.నర్సింహులు , తిమ్ములమ్మ భర్త కీ.ఈరన్న తదితరులకు చీరలు పంపిణీ చేసి పరామర్శించి వారితో పాటు కాలని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యు.సునీత, ముత్యాలమ్మ, లక్ష్మిదేవమ్మ యు. మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జీతాల పట్ల హరీష్ రావు వ్యాఖ్యలు అక్షేపనీయం అభ్యంతరకరం




**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉద్యోగుల జీతాల బూచి చూపి, రైతులను రెచ్చగొట్టేటట్లు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు  రైతుబంధు డబ్బులు ఆపి ఉద్యోగులకు  జీతాలు చెల్లిస్తారా? అంటూ చేసిన వ్యాఖ్యలు అక్షేపనీయమని, తీవ్ర అభ్యంతరకరం అని,  హరీష్ రావు చేసిన  వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్  మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్ అన్నారు. శుక్రవారం  జిల్లా కేంద్రంలోని  ఆ సంఘం కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులు నెలరోజుల పాటు పనిచేసిన తర్వాత నెల మొదటి తేదీన వేతనాలు పొందడం ఉద్యోగుల హక్కు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం 2019 నుండి ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీన వేతనాలు చెల్లించకుండా 15వ తేదీ వరకు వేతనాలు చెల్లించడం గత ప్రభుత్వం చేసిన ఘోరతప్పిదమన్నారు.నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం మార్చి నెలలో మొదటి తేదీన వేతనాలు చెల్లించినందుకు ప్రతిపక్షంగా అభినందించాల్సింది పోయి ఉద్యోగులకు రైతులకు మధ్య తగాదా సృష్టించేటట్లుగా హరీష్ రావు వ్యాఖ్యలు చేయడం శోచనీయమని, గతంలో వారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగుల వేతనాలు, పెండింగ్ బిల్లులు ఏరియర్స్ తదితర బకాయిలను వెంటనే విడుదల చేయాలని పలుమార్లు  హరీష్ రావు కి విన్నవించిన పరిష్కారం చేయలేదన్నారు. పెండింగ్ బిల్లులు నేటికీ ఈ కుబేర్లో పేరుకుపోయి ఉద్యోగులకు అందలేదన్నారు. సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు డీఏ బకాయిలు, పీఆర్సీ బకాయిలు గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి సకల జనుల సమ్మెలో కీలక పాత్ర పోషించి తెలంగాణ సాధనలో తమ వంతు పాత్ర నిర్వహించిన ఉద్యోగుల జీతాల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం  సరైంది కాదన్నారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, జిల్లా కోశాధికారి వి భాస్కర్, జిల్లా కార్యదర్శులు అజయ్, కిష్ట్యానాయక్, హేమంత్ కుమార్, మన్యం కృష్ణయ్య,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్ గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సృజన పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన భారం భావి శివాలయం





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** శివ రాత్రి పర్వదినంగా భక్తుల సందడితో భారంభవి శివాలయం విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబైంది, శివాలయం ముందు రెట్ట పట్టు ఆటలు, భక్తులకు అన్నదానం కార్యక్రమం, జన జాతరని తలపించింది. శివాలయంలో శివుని దర్శనానికై భక్తులు చాలా సేపు వరసలో నిలబడుతూ దేవుని దర్శించుకోవడం జరిగింది. రేపు కూడా యధావిధిగా కొనసాగుతూ అధిక భక్తులు వచ్చే అవకాశం ఉంది.

## గుండాలలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం





**వెల్దండ :** శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గుండాల శ్రీ అంబా రామలింగే శ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల సందర్భంగా శుక్రవారం భక్తులకు జియగుడా యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ , మండలి మహేష్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ లు యెన్నం భూపతి రెడ్డి , ఆనంద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ కుమార్ లు ప్రారంభించారు. గుండాల ఉత్సావాలు ముగిసే వరకు భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని  నిర్వాహకులు తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు.  అంబా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి , రమేష్ నాయక్ , శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.  ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో పడ్లు పంపిణి. గుండాల బ్రహ్మోత్సవాలను ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పండ్లు , తాగునీటి బాటిల్స్ ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పూరి రమేష్ తదితరులు ఉన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న గొంగళ్ల రంజిత్ కుమార్





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోతుల గిద్ద గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా అరణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న నడి గడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ గ్రామానికి సమీపంలో ఉన్న గుట్టపై వెలసిన అరణ్యేశ్వర స్వామి ఉత్సవాలు రుద్రాభిషేకం రుద్ర హెూమం కార్యక్రమం జరిగాయి. అంగరంగ వైభవంగా మహెూత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. నిర్వహించిన ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు లవన్న,పరుశరామ్,ప్రేమ్ రాజ్, రంగస్వామి,కార్తిక్,బంగి పరుశ, ఆశన్న, దొడ్డన్న, గోపాల్, అంజి, అల్లపాడు వీరేష్, గోవిందు లతో పాటు.గ్రామ నాయకులు వీరేష్, జమ్మన్న,రామకృష్ణ,రాము,కృష్ణజమ్మన్న,సాయన్న,ఆంజనేయులు కృష్ణ, దరెప్ప, నరేష్, విజయ్, జంగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**కొత్తపల్లి మేజర్ న్యూస్** :ఈరోజు కొత్తపల్లి మండలంలో మరియు దుప్పటిఘట్ గ్రామంలో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ వాలంటరీ కొత్తపల్లి నరేష్  ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ కోఆర్డినేటర్ నాగమ్మ గారు మహిళా దినోత్సవం ప్రాముఖ్యత కార్మికత నుండి పుట్టుకొచ్చిన ఉద్యమం మహిళా దినోత్సవం గురించి మాట్లాడుతూ పనికి తగిన సమాన వేతనం, ఓటు హక్కు, మహిళల స్వేచ్ఛ స్వతంత్ర నిర్ణయాలు  ఈ ఒక రోజు కాదు అన్ని రోజులు సంతోషంగా ఉండాలి అప్పుడు గురించి చాలా క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి అలాగే అగన్వడి టీచర్స్ మరియు మహిళా సంఘం సభ్యులు గ్రామ యువ కేంద్రం వాలంటీర్ నరేష్ యాదవ్ మరియు గ్రామ మహిళలు 69 మంది పాల్గొని విజయవంతం చేశారు.

## లోటస్ వాటర్ బర్తింగ్: వినూత్నమైన ప్రసవ అనుభవం



హైదరాబాద్, మేజర్ న్యూస్: జయలక్ష్మికి అసాధారణమైన ప్రసవ అనుభవం కావాలనే కోరిక ఆమెను ఒక పరివర్తన ప్రయాణంలో నడిపించింది, చివరికి బెంగుళూరులోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ప్రసూతి వైద్యురాలు డాక్టర్ శైలజ ఎన్ యొక్క కరుణామయ సంరక్షణలో ఆ ప్రయాణం విజయవంతంగా ముగిసింది.లోటస్ వాటర్ బర్తింగ్ అనే ప్రత్యేకమైన మరియు వినూత్న ప్రక్రియ ద్వారా విజయవంతంగా బిడ్డను ప్రసవించడం ద్వారా ప్రపంచ స్థాయి ప్రసూతి మరియు గైనకాలజీ సంరక్షణను అందించడంలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ తన నైపుణ్యాన్ని మరోసారి ప్రదర్శించింది. ఈ సహజ ప్రక్రియను అనుసరించాలనే తల్లి ఎంపిక, సాంప్రదాయిక శిశుజనన పద్ధతులకు బదులుగా సంపూర్ణ సంరక్షణ మరియు సహజ ప్రక్రియల ద్వారా ప్రత్యామ్నాయ ప్రసవ ఎంపికల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను సూచిస్తుంది. అనేకమంది ఆరోగ్య సంరక్షణ నిపుణులతో అనేక కన్సల్టేషన్ల తర్వాత, శ్రీమతి జయలక్ష్మి బెంగుళూరులోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో అడుగుపెట్టారు. లోటస్-వాటర్ బర్తింగ్‌లో డాక్టర్ శైలజ ఎన్ కీర్తి , నైపుణ్యం ఆమెను అక్కడకు రప్పించింది. డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో, శ్రీమతి జయలక్ష్మి ఈ ప్రసవ పద్ధతి యొక్క ప్రయోజనాల గురించి, ప్రత్యేకంగా ప్రసవ సమయంలో మరియు ప్రసవ అనంతర సమయంలో నొప్పిని నిర్వహించడంలో దాని ప్రభావం గురించి పూర్తి పరిజ్ఞానం పొందారు. బెంగుళూరులోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లోని అబ్‌స్టెట్రిక్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజ ఎన్ మాట్లాడుతూ ఈ సరికొత్త సహజమైన ప్రసవ పద్ధతిని స్వీకరించడం ద్వారా విజయవంతంగా ఆరోగ్యకరమైన బిడ్డను ప్రసవింప చేయగలిగినందుకు మా అందరికీ ఆనందకరమైన క్షణమిది. జయలక్ష్మి ఈ ప్రక్రియ ద్వారా ప్రసవించాలని కోరుకున్నారు. మా బృందం మార్గదర్శకత్వంలో ఆమె ఎలాంటి సాంప్రదాయ ప్రసూతి జోక్యాలు లేకుండా సౌకర్యవంతంగా ప్రసవించారు. శస్త్రచికిత్సా విధానాలు లేకపోవడం, లోటస్ మరియు నీటి అడుగున డెలివరీ టెక్నిక్‌లు రెండింటినీ చేర్చడం వంటివి ఈ ప్రక్రియను మరింత శక్తివంతం చేసిందని అన్నారు. లోటస్ వాటర్ బర్త్ యొక్క సిద్ధాంతంలో ప్రధానమైనది ప్రసవానికి సిద్ధంగా వున్న తల్లి, బిడ్డ మధ్య సహజ సంబంధాన్ని కాపాడుకోవడం. అందువల్ల ఈ ప్రసవం లో : మావిని నిలువుకోవడం, వెంటనే బొడ్డు తాడును కత్తిరించడం అవసరం లేదు. బదులుగా, శిశువు, మావి రెండూ సున్నితంగా ప్రసవించబడటం తో పాటుగా శిశువైద్యుని చేతికి అప్పగించబడ్డాయి. ఈ ప్రత్యేకమైన అభ్యాసంతో వుట్టిన 5-15 రోజుల తర్వాత మావి యొక్క సహజ నిర్లిప్తతను అనుమతిస్తుంది, ఈ ప్రసవ ప్రక్రియ యొక్క సున్నితమైన, నాన్-ఇన్వాసివ్ స్వభావాన్ని నొక్కి చెబుతుంది. అనేక ఇతర ప్రసవ పద్ధతులకు డిమాండ్ పెరుగుతూనే ఉన్నందున, శ్రీమతి జయలక్ష్మి వంటి ప్రసవ కథనాలు కాబోయే తల్లుల విభిన్న అవసరాలు, ప్రాధాన్యతలను తీర్చడంలో వ్యక్తిగతీకరించిన సంరక్షణను స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతపై దృష్టి సారించే నిదర్శనంగా తోడ్పడుతుంది.

## కాంగ్రెస్ నేత బండి రమేష్‌పై విమర్శలా

### సతీష్ అరోరా అక్రమ నిర్మాణాలను వెలికితీస్తాం

### కోట్లకి ఎలా పడిగెత్తాడు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ ద్రోహి సతీష్ అరోరా ఉద్యమకారులను వేధించి ఎమ్మెల్యేని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు సంపాదిం చలేదా అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు. కూకట్ పల్లి నియోజక వర్గం బీఆర్‌ఎస్ కోఆర్డినేటర్ పేరుతో నియోజకవర్గంలోని కార్పొరేటర్లను డమ్మీగా చేసి అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ కోట్లాది రూపాయలు సంపాదిం చారని ఆరోపించారు. కూకట్ పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ పై విమర్శలు చేసే పద్ధతి కాదన్నారు. కూకట్ పల్లి జోనల్ పరిధిలో అధికారులను బెదిరించి వేలాది మంది బిల్డర్లు/ బిల్డింగ్ నిర్మాణదారుల వద్ద కోట్లాది రూపాయలు వసూలు చేసింది నిజం కాదని ప్రశ్నించారు. త్వరలోనే రెడ్డి సతీష్ అరోరా అధికారాన్ని అడ్డం పెట్టుకొని రక్తం తాగిన విధంగా అమాయకులను బెదిరించి ఆరోపించారు. నీలో తెలంగాణ రక్తం ప్రవహిస్తే తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి తెలంగాణ ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సతీష్ అరోరా నియోజకవర్గంలో చేసిన ఆగడాలు అక్రమాలపై చార్జీషీట్ విడుదల చేస్తామని, బాధ్యులైన అధికారులపై సైతం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని శేరి సతీష్ రెడ్డి అన్నారు.

## ఇబ్రహీంబాగ్‌లో మైనార్టీ గురుకుల కళాశాల-పాఠశాల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్,హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ, కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తోకల్సి రాష్ట్ర మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల క్యాంపస్ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సి.ఎం. రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా విద్యార్థులతో ముచ్చటించి,వారికి కొండంత ధైర్యాన్ని నూరిపోశారు. అనంతరం విద్యార్థులు ప్రత్యేకంగా తాము చిత్రించిన సి.ఎం. రేవంత్‌రెడ్డి ఫోటో చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్,టెమరీస సెక్రెటరి అయేషా నుస్రత్ జహాతోపాటు పలువురు కార్పొరేటర్లు,వివిధ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.



.మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కర్మన్ ఘాట్ శ్రీ శ్రీ శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి..... కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్...

## 7సీస్‌కు ఫిక్కీ ప్రతిష్ఠాత్మక అవార్డు




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ గేమింగ్ సంస్థ 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్కు ప్రతిష్ఠాత్మక బెస్ట్ యానిమేటెడ్ ఫ్రేమ్స్ అవార్డు దక్కింది. ఉత్తమ భారతీయ గేమ్స్ విభాగంలో కంపెనీ అభివృద్ధి చేసిన రోలర్ కోస్టర్ గేమ్ కు ఈ గౌరవం దక్కింది. ముంబైలో ఇటీవల జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫిక్కీ)కార్యక్రమంలో 7సీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.మారుతీ శంకర్ ఈ అవార్డును స్వీకరించారు. రోలర్ కోస్టర్ ఇప్పటికే ఆండ్రాయిడ్ పై 20 లక్షల పైగా డౌన్లోడ్స్ నమోదు చేసింది. తాము రూపొందిం చిన అల్టిమేట్ కార్ రేసింగ్, మాన్స్టర్ ట్రక్ 3డీ గేమ్స్ బెస్ట్ మొబైల్, ట్యాబ్లెట్ గేమ్ విభాగాల్లో ఫైనల్కు చేరాయని మారుతీ శంకర్ తెలిపారు.. తక్కువ నిడివి గల గేమర్ షార్ట్స్ యాప్నకు యువత నుంచి మంచి ఆదరణ లభిస్తున్నట్లు పేర్కొన్నారు.

## హిందీ ప్రచార సభలో మహిళా ప్రముఖులకు ఘన సత్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేష ప్రతిభ ప్రదర్శిస్తున్న మహిళా ప్రముఖులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ప్రతి మహిళ తల్లితో సమానమని.. వారి శక్తికి సాటి లేదని అన్నారు. మహిళలు లేకపోతే లోకానికి వెలుగు లేదని కీర్తించారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ఎస్.గైబువల్లి, ప్రముఖ న్యాయవాదులు జే.వెంకటరామ్ నర్సింహరెడ్డి, మహాపాత్రుడు, మిలింద్ ప్రకాశన్ పబ్లిషర్స్ అధినేత శ్యాఎతికాంత్ భారతి, మహిళా ప్రముఖులు నీల మహంతి, విజయ, మాధురి, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ గార్డెన్‌లోని శివాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం పూజ చేసిన ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శుక్రవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోగల శివాలయంలో బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా కుటుంబ సభ్యులతోకల్సి స్వామివారికి రుద్రాభిషేకం,అర్చన పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాన్ని సుశీల్ మహరాజ్ చేతులమీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు వై.శ్రీనివాస్,మంజులా, కిరణ్, అస్మిత్, నీలేష్, దీక్షితా,ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు పాయల జాతరలో శ్రీవన దుర్గా భవాని మాతకు పట్టు వస్త్రాలను సమర్పించిన జె.దశరథ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా టి.డి.పి. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు పార్టీ తరపున ఏడుపాయల దేవాలయంలోనున్న శ్రీవన దుర్గా భవాని మాతకు పట్టు వస్త్రాలను సమర్పించే కార్యక్రమంలో భాగంగా, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు శుక్రవారం టి.డి.పి. జాతీయ ప్రచార



కార్యదర్శి జె. దశరథ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం జె.దశరథ్ మాట్లాడుతూ ఇక్కడి అమ్మవారు ఎంతో మహిమగల అమ్మవారు అని, ఏడుపాయల వన దుర్గా భవాని అమ్మవారి ఆశీర్వాదంతో తప్పకుండ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టి.డి.పి. అఖండ విజయం సాధించి, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం తథ్యమని ఆయన జోస్యం పలికారు. లోక్‌సభ ఎన్నికల్లోకూడ టి.డి.పి. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన చెప్పారు.

## నమ్మకం ఉంచి భక్తి మార్గంతో నడవలి

**- మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

**- పలు దేవాలయలో పూజలు చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



**తిమ్మాజిపేట, మేజర్ న్యూస్ :** దేవుని పై నమ్మకం ఉంచి భక్తి మార్గంతో నడవలని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురిష్కరించుకొని తిమ్మాజిపేట మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటనచేశారు. నేరాలపల్లి మారేపల్లి ఆవంచ గ్రామాలలో శివ పార్వతి కల్యాణ మహోత్సవానికి హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పనికి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆవంచ గ్రామానికి దూరంగా ఉన్న బుడమల గట్టు పై ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండలం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి నాయకుడు శ్రీనివాస్ బహదూర్ దానం బాలరాజ్ లక్ష్మీనారాయణ మల్లయ్య గౌడ్ సురేందర్ రెడ్డి దామోదర్ రెడ్డి వివేక్ రెడ్డి అశోక్ రెడ్డి మనోహర్ తిరుమలేష్ వున్నారు.

## మహిళకు సముచిత గౌరవం కల్పించాలి

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సింగిరెడ్డి వాసంతి**



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** సమాజంలో మహిళకు సముచిత స్థానం కల్పించినప్పుడే ఆ సమాజం,ఆ సంస్కృతి అభివృద్ధి పథంలో వుంటుందని బి.అర్.యస్ రాష్ట్ర నాయకురాలు సింగిరెడ్డి వాసంతి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వాసంతి,నాగణమోని నాగమ్మ, నందిమల్ల.శారద, ఉంగ్లం అలేఖ్య పలువురు మున్సిపల్‌కార్మికురాలను, విశ్రాంత ఉపధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ స్త్రీలను అన్ని రంగాలలో ప్రోత్సహించిన దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు కదిలాయని అన్నారు. ప్రభుత్వాలు మహిళలకు స్వయం ప్రతిపత్తినీ కల్పించి ఉపాధి అవకాశాలు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎం.పద్మమ్మ, డి.బాగ్యమ్మ విశ్రాంత ఉపాధ్యాయులు సింగమ్మ, భారతమ్మ, సాయిలీల, కవిత, జయశ్రీ, మరియు నాయకులు నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, సూర్యవంశం గిరి జోహెబ్, అణపటి రాము, తోట శ్రీను, సత్యం పాల్గొన్నారు.

# శంభో శివశంభో శివ శివ శంభో

**- మహా కుంబాభిషేకమును ప్రారంభించిన ఎమ్మెల్యే ,కలెక్టర్**

**- అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు**

**- స్వామివారిని అభిషేకాలతో ఓం నమశ్శివాయ అన్న భక్తులు**

**- ఆకాశ జ్యోతిని ఎగరేసిన శివ స్వాములు**

**- భారీ పోలీసు బందోబస్ ఏర్పాటు చేసిన డిఎస్పి సత్యనారాయణ**

**- కలుశానికి అభిషేకం పూజలు చేసిన కలెక్టర్ ఎమ్మెల్యే**

**- రాత్రి బలం బ్రహ్మేశ్వర సన్నిధిలో కెక్కిరిచిన భక్తులు**

**- ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి**



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** శంభో శివ శంభో శివ శంభో శంకర ఓం నమశివాయ అంటూ భక్తులు దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠనైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి సన్నిధిలో వేలాదిమంది భక్తులు మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం పైన ఉన్న గత 100 సంవత్సరాల క్రితం నుండి మహా కుంభాభిషేకం పూజలు చేయకపోవడంతో ప్రస్తుత ఆలయ పాలకమండలి ఆలయ అధికారులు అర్చకుల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో మహాశివరాత్రి శుక్రవారం రోజు మహా కుంభాభిషేకం పూజలను జరిగే విధంగా ఏర్పాటు చేశారు. ఈనెల 4వ తేదీ నుండి దక్షిణ కాశిగా పేరుగాంచిన బాల బ్రహ్మేశ్వర స్వామి సన్నిధిలో అర్చకుల ఆధ్వర్యంలో యజ్ఞమును నిర్వహించారు. ఎనిమిదవ తేదీ శుక్రవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రాలు చదువుతూ బాల బ్రహ్మేశ్వర స్వామి గాలిగోపురం పైన ఉన్న కలశానికి జోగులాంబ దేవి అమ్మవారి గాలిగోపురం పైన ఉన్న కలశానికి మహా కుంభాభిషేకం పూజలను పాలాభిషేకంతో నిర్వహించారు. వేలాదిమందిగా పాల్గొన్న భక్తులు మహా కుంభాభిషేకం పూజలను చూసి భక్తులు ఎంతో ఆనందపరిచారు. ఈ మహా కుంభాభిషేకం పూజలను చూసి పూర్వజన్మలో చేసుకున్న పుణ్యఫలమేనని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



అలాగే జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆలయంలో అమ్మవారిని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా వివిధ దూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిమందిగా తరలివచ్చి అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 గంటలకు భక్తులు ఒకేసారి అధిక సంఖ్యలో తరలి రావడంతో క్యూ లైన్ లో నిలబడి అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి దక్షిణ కాశీలోని జాగరణ చేయడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.





## మహిళాసాధికారత కోసం పోరాటం కొనసాగించాలి

**- పి.కళావతమ్మ**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మహిళా సాధికారత కోసం పోరాటం కొనసాగించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ కళావతమ్మ, 2వ ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మహిళలకు పిలుపునిచ్చారు. వనపర్తి కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యు) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇటీవల విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో స్టాఫ్ నర్స్ గా ఎంపికైన చిట్టెమ్మను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో పురుషునితో సమాన గౌరవం మహిళలకు దక్కటం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. పురుషులతో సమానంగా రాణిస్తున్న వివక్ష, దాడులు, అణచివేత జరుగుతోందన్నారు. మహిళలు బాలికలపై అత్యాచారాలు తగ్గటం లేదని, ప్రేమోన్మాదుల కత్తిపోట్లకు యువతుల బలి ఆగటం లేదన్నారు. కుటుంబంలో పిల్లల పెంపకంలో లోపమే ప్రధాన కారణమన్నారు. బిడ్డలను చక్కగా పెంచితే కొంత వరకైనా ఆకృత్యాలు తగ్గుతాయన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే కఠిన చట్టాలు వస్తాయన్నారు. ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ పలువురు మాట్లాడారు. కృష్ణవేణి,అనసూయ, జయశ్రీ, సువర్ణ, అరుణ, అమృత, సుమిత్ర, చిట్టెమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

***మద్యం బెల్ట్ షాపులను తొలగించాలని తీర్మానం :*** పేద మహిళల కుటుంబాలను ఛిద్రం చేస్తున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తీర్మానం చేశారు. విచ్చలవిడిగా బెల్టు షాపుల ఏర్పాటు వల్ల కుటుంబ పెద్దలు తాగుడుకు బానిసై అనారోగ్యంతో మరణిస్తున్నారని, ఫలితంగా భార్యల తాళిబొట్లు తెగుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద దిక్కును కోల్పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బెల్టు షాపులను తొలగిస్తామని ప్రకటించారని ఇంకా అమలు చేయలేదని, వెంటనే చర్యలు చేపట్టాలని తీర్మానంలో డిమాండ్ చేశారు. జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ తీర్మానం ప్రవేశపెట్టగా అందరూ చప్పట్లతో ఆమోదం తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన చేస్తామని ప్రకటించారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757